26న రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం

- బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్



హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): 'సంవిధాన్ గౌరవ్ దివస్' (రాజ్యాంగ దినోత్సవం) వేడుకలను ఈ నెల 26న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. మంగళవారం పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్‌వీ సుభాష్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల పర్యవేక్షణకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శి డా ఓఎస్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి డా వీ పుల్లారావు యాదవ్ సభ్యులుగా కొనసాగుతున్నారన్నారు. ఈనెల 26న తెలంగాణలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సుకు పార్టీ జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

CMC | సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
బిల్డింగ్ మెయింటినెన్స్, హెడ్ క్వార్టర్స్

Lr.No.11/EE/BLDG-MAINT/HQ/CMC/2026-27, తేదీ: 17-11-2026
NIT No.11/EE/BLDG-MAINT/HQ/CMC/2026-27,తేదీ: 17-11-2026, పని పేరు: ID కార్డ్స్ మరియు ID కార్డ్ హోల్డర్స్, అంచనా మొత్తం: 101.00 లక్షలు. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ/వివరం తేదీ & సమయం: 18-11-2026న సా. 4.00గం./25-11-2026న సా. 4.00గం. అధికారి పేరు & వివరనామా: శ్రీమతి సిహెచ్. శ్రీకాంతి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బిల్డింగ్ మెయింటినెన్స్, హెడ్‌క్వార్టర్స్, CMC. సెల్:9849908080. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బిల్డింగ్ మెయింటినెన్స్, హెడ్ క్వార్టర్స్, CMC
DIPR RO.No.13862-PP/CL/ADVT/2026-27, Dt: 17-11-2026

HDB FINANCIAL SERVICES | HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, ఆ గార్డెన్ రోడ్డు, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09. శాఖ కార్యాలయం: మెస్సర్స్ HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్,
చిరునామా: శ్రీ బాలాజీ PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నం. 1-8-616, 1, ప్రకాశ్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

వేలం అమ్మకం ప్రకటన సహిత ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/కో-అప్లిసెంట్/సాధారణ ప్రజలకు)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9 (1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియగు దిగువ సంతకంచారు " ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు " అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" దానిని పేర్కొంటూ హామీతో దిగువ తెలిపిన రుణ ఖాతా కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

1) ఆప్లిసెంట్ మరియు కో-ఆప్లిసెంట్ పేరు మరియు చిరునామా: 1) మాతృశ్రీ ఎతికొప్పుల, ఇంటి నం. 3-5/2, అల్లూనగర్, కరీంనగర్-505001, తెలంగాణ మరియు ఆఫీసియల్ ఇంనం. 8-1-110 78-1-111, సర్వే నం. 376, విస్తీర్ణం, 292.24 చదరపు గజాలు, కట్టారాంపూర్, కరీంనగర్-505001. 2. మాస్తిత ఎతికొప్పుల, ఇంటి నం. 3-5/2, అల్లూనగర్ రోడ్డు, కరీంనగర్-505001, తెలంగాణ. 3. నలమాస్తు సంతోష్, ఇంనం. 8-1-1107 మరియు 8-1-111,కట్టారాంపూర్, కరీంనగర్, -505001, తెలంగాణ. 4. మాదురి నేలమంత, ఇంనం. 801-110, ఎరుకలగుడిసెల, కరీంనగర్-505001, తెలంగాణ.
రుణ ఖాతా నం.50719689, 11-06-2025 నాటికి రూ.1,16,93,275.59/- (ఒక కోటి పదహారు లక్షల తొంభై మూడు వేల రెండు వందల డెబ్భై ఐదు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరివడ్డీ/ అనుషంగిక ఖర్చులు/వ్యయాలతో సహా.
సెక్యూర్డ్ క్రెడిటారీకు తెలిసిన ఏవిని భారాలు రుణభారాల వివరాలుటేవు
స్థిరాస్తుల వివరాలు: ఖతమ్ నం.: సబ్ తాలూ మరియు జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్ కరీంనగర్ అధికార పరిధిలో, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ పరిధిలో కరీంనగర్, కట్టారాంపూర్ లోనిటి వద్దగం సర్వేనం. 376లో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 741 చ.అడుగులు మరియు మిడిల్ అంతస్తు ప్లింత్ ఏరియా 775.50 చ.అడుగులు మొత్తం విస్తీర్ణం 292.24 చగజాలు లేదా 244.34 చ.మీటర్లు కలిగిన మున్సిపల్ డోర్ నం. 8-1-110 (మిడిల్ అంతస్తు) మరియు 8-1-111 (గ్రౌండ్ ఫ్లోర్) కలిగిన ఆర్.సి.సి.రూఫ్డ్ గ్రౌండ్ ప్లోర్ మరియు మిడిల్ అంతస్తు ఇల్లు యావత్తు. ఉత్తరం: కొమరయ్య ఇల్లు, దక్షిణం: ప్రతిపాదిత 30ఆ.మీరోడ్డు, తూర్పు: చంద్రయ్య ఇల్లు, పడమర: ఎస్. పుష్ప ఇల్లు

రిజర్వు ధర	బయానా డిపాజిట్	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ మరియు సమయం	బయానాకు చివర తేదీ & సమయం
Rs.1,16,39,052/-	Rs.11,63,905/-	Rs.1,00,000/-	04-12-2026న ఉ.11.00గం. నుండి మ. 12.00గం. వరకు	03-12-2026న సా.6.00గం.వరకు

టెండర్-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు:
1. వేలం విక్రయం 5 నిమిషాల అవధితో పాటించబడుతూ పైన పేర్కొన్న పట్టికలో సూచించిన తేదీలలో ఆన్‌లైన్ ఇ- వేలం బిడ్డింగ్ విధానంలో నిర్వహించబడుతుంది మరియు వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా బిడ్డింగ్ చేయవచ్చును. 2. ఆసక్తిగల బిడ్డర్లు తమ EMD మొత్తాన్ని లాగ్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా (https://www.bankeauctions.com లో తమ పేరు నమోదు చేయడంలు ద్వారా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు) పెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా చాలాలు చేయాలి. బయానాను ఏ HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ పేరున తీసిన రిజర్వు ధరలో 10% బయానా కొరకు ఆర్టీ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించాలి. పీబీ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు (పవర్ ట్రేస్) తదుపరి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా బిడ్డింగ్ సమయం సమయంలోగా ఔటోర్లోడ్‌లో దిగువ చాలాదుపత్రాలను అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. అవగా i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ కాపీ. ii) పాన్ కార్డ్ కాపీ, iii) గుర్తింపు / చిరునామా రుజువు (KYC) రుజువు అవగా ఓటర్ ఐడి కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొ.గు స్వయం ధృవీకృత కాపీ, ఐడి లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-II & III సాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయాలి (వేరిఫికేషన్ https://www.bankeauctions.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) తగురీతిగా పూర్తి చేసిన తరువాత మరియు ఫైనల్ కొరకు అవసరం. ఆసక్తిగల బిడ్డర్లు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనే ముందు, వర్తించగల ఎంట్-సే బిడ్డింగ్ మొ.గాలపై కట్టుబాట్లు/ షరతులు అంగీకరించాలి. ఇతరుల తరపున వేలంలో పాల్గొనే అభిజ్ఞ ప్రతినిధులు ఎట్టి పరిస్థితులోనూ అనుమతి లేదు. 4. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల బిడ్డర్లు బిడ్డర్ ఫీజుగా మొత్తం రూ. 5,900/- (రూపాయలు ఐదు వేల తొమ్మిది వందలు మాత్రమే) + GST (18%) = రూ. 6,962/- మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఈ మొత్తం తిరిగి చెల్లించబడదు. 5. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల బిడ్డర్లు బిడ్డర్ ప్రతిపాదించిన బిడ్ మొత్తంలో 25% (చెల్లించిన బయానా తులుపుకుని) చెల్లించాలి మరియు అమ్మకం నిర్ధారణ అయిన తేదీ నుండి 15 రోజులలోపు మిగిలిన 75% మొత్తాన్ని చెల్లించాలి, అలా చేయడంలో విఫలమైతే, 25% పైరంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. ఎట్టి పరిస్థితులోనూ అది వాపసు ఇవ్వబడదు. పైన పేర్కొన్న విధంగా మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లించడంలో విఫలమయినట్లయిన బిడ్డర్ విఫలమైతే, తదుపరి విఫలమయినట్లయిన బిడ్డర్‌ను పరిగణించి, అమ్మకాన్ని పూర్తి చేయడానికి వారికి హక్కు కల్పించబడుతుంది. 9. ఆస్తుల సర్టిఫికేటు ఫలితాలు అమ్మకపు ప్రతిపాదన తీసుకున్న మాత్రమే, అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారునికి ఆమోదించిన అమ్మకపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. 10. విజయవంతమైన కొనుగోలుదారు చట్టు ప్రకారం వర్తించే విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన రుసుములు చెల్లించవలసిన వార్షిలు/ఫీజులను భరించాలి. 11. విజయవంతమైన బిడ్డర్ ప్రదుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చెల్లించవలసిన చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), ఎవైనా ఉంటే బిడ్డర్, తప్పనిసరిగా చెల్లించాలి. 12. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండా టెండర్ లేదా బిడ్డు, ఎవైనా లేదా అన్ని ఆఫర్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి మరియు వేలంపాటను వాయిదా వేయడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది. అంతేకాకుండా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నిబంధనలు మరియు షరతులను సవరించడానికి కూడా వారికి పూర్తి అధికారం ఉంటుంది.

తేదీ:17-11-2026, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, మెస్సర్స్. HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్

PRUDENT ARC LIMITED
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 611, D మాల్, ప్లాట్ నం. A-1, నేతాజీ సుభాష్ ప్లేస్, పిటంపురా, న్యూ ఢిల్లీ -110 034. Tel: +91-11-45320000 | Email Id: info@prudentarc.com
CIN: U74900DL2011PLC225445

అనుబంధం IV (రూల్ 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇప్పటి వరుకూ రిడిట్ చేయబడుతుంది) రోని నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో రదువబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సంబంధిత ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తున్న **ప్రూడెంట్ ARC లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకంచారు సదుపు కాలపరిధిలోగా బకాయిలు తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)లను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేసారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్‌లో సహ ఫైనాన్షియల్ చట్టంలోని సెక్షన్ 5లోని నిబంధనల ప్రకారం ఆసక్తిగల ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తున్న **ప్రూడెంట్ ARC లిమిటెడ్** పేరున కేటాయించబడినది. అటువంటి ఆప్లిసెంట్ విషయం దాని సామర్థ్యంతో **ప్రూడెంట్ ARC లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకంచారు స్వాధీనం చేసుకున్నారు రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత (లు) / సహ- రుణగ్రహీత(లు)/ తనఖాదారు/ హామీదారు పేరు & LAN	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తులు)	స్వాధీనతా తేదీ
1 పోతు శ్రీనివాస్ పవర్‌లూమ్ (రుణగ్రహీత), శ్రీనివాస్ పోతు (సహ-రుణగ్రహీత సం.1) & రమ పోతు (సహ-రుణగ్రహీత సం.2) HCFKARSEC00001045885	(01/07/2026) 27-06-2026 తేదీ నాటికి రూ. 15,30,969/-	సబ్ రిజిస్ట్రార్ సుల్తానాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా పెద్దపల్లి రెవిన్యూ మండలం జూలపల్లి రెవిన్యూ గ్రామం జూలపల్లి, కోనరావుపేట గ్రామం మరియు గ్రామ పంచాయతీలోగల ఆస్తి 432 చదరపుగుల విస్తీర్ణపు గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 230.00 చగజాలు లేదా 192.28 చ.మీటర్ల మొత్తం విస్తీర్ణం అసెస్‌మెంట్ నం. 1970 ప్రకారం నం. 16-29గల ఫ్లోర్‌షిప్ ఇల్లు యావత్తు **సరిహద్దులు:** ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: దాడి సర్వయ్య ఖాళీ భూమి, తూర్పు:దాడి సర్వయ్య ఖాళీ భూమి, పడమర: పోతు సర్వయ్య ఖాళీ భూమి.	14-11-2026
2 గాయత్రి ఫైబలింగ్ (రుణగ్రహీత), కదాసి వజ్రమ (సహ-రుణగ్రహీత సం.1) & కదాసి సతీష్ (సహ-రుణగ్రహీత సం.2) HCFKARSEC00001020958	(27/07/2026) 06-07-2026 తేదీ నాటికి రూ. 7,73,815/-	పొహద్రండి మున్సిపాలిటీ లిమిట్స్ పరిధిలో కరీంనగర్ జిల్లా పొహద్రండి మండలం, పొహద్రండి రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీ పద్దగల సర్వే నం. 414లో 72.00 చ.అడుగుల ప్లింత్ ఏరియా మరియు 133.74 చగజాల విస్తీర్ణపు భూమిలో ఇంటి నం. 13-67 కలిగిన ఫైట్ ఇల్లు మరియు **సరిహద్దులు:** తూర్పు: మాచర్ల అంజయ్య మరియు మాచర్ల లింగయ్య భూమి, పడమర: జి.పి.రోడ్డు, ఉత్తరం: కదాసి రాజశేఖర్ హాలగొడ్డిన ఇల్లు, దక్షిణం: కదాసి గంగాబాయి ఇల్లు.	14-11-2026
3 మెస్సర్స్ హలో మిథైట్స్ (రుణగ్రహీత), వలని పద్మ (సహ-రుణగ్రహీత సం.1) , శేఖర్ వలని (సహ-రుణగ్రహీత సం.2) & వలని సుబ్రమణ్యం (సహ-రుణగ్రహీత సం.3) UGKARMS0000062688	(27/07/2026) 06-07-2026 తేదీ నాటికి రూ. 17,92,731/-	సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గంగాధర జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ కరీంనగర్, ఆసిఫ్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలం, ఆసిఫ్‌నగర్ (బాపుపేట్) గ్రామం వద్దగల 525.00 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలుపుకుని 186.07 చగజాలు లేదా 155.62 చ.మీటర్లకు సమానమైన విస్తీర్ణం, ఖాళీ స్థలంతో గ్రామ పంచాయతీ నం. 1-100/1/3 కలిగిన ఆర్.సి.సి. భవనం స్థిరాస్తి యావత్తు **సరిహద్దులు:** ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: సున్నపు శేషవర్ధన్ ఆస్తి (పార్టీ నం.2), తూర్పు: సున్నపు శేషవర్ధన్ ఆస్తి (పార్టీ నం.2), పడమర: రోడ్డు.	16-11-2026
4 ఆత్రేయ బిల్డ్‌టైల్స్ బ్రిక్కింగ్ కంపెనీ (రుణగ్రహీత), బూర్ల రాజు (సహ-రుణగ్రహీత సం.1) & బూర్ల తనుశ్రీ (సహ-రుణగ్రహీత సం.2) HCFKARSEC00001020223	(27/07/2026) 06-07-2026 తేదీ నాటికి రూ.18,67,879/-	రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలో చమనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలం, చమనపల్లి గ్రామం వద్దగల సర్వే నం. 734/Hలో 510.16 చగజాలు లేదా 426.71 చ.మీటర్ల విస్తీర్ణపు ఖాళీ స్థలంతో పాటు 1068.75 చ.అడుగుల జి+2 (పాక్షిక) కలిగిన ఆర్.సి.సి.భవనపు 1068.75 చ.అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా కలిగిన నం.3-5 (పాత), 3-5/1 (కొత్త) కలిగిన ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు:** తూర్పు: దొంతం బద్దయ్య ఖాళీ స్థలం, పడమర: కవ్వ ఎల్లయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: కవ్వ ఎల్లయ్య ఇల్లు, దక్షిణం: 16 అడుగుల వెడల్పు రోడ్డు.	14-11-2026
5 ధన్యంతర అయస్కేవర్ వికిశాలయం (రుణగ్రహీత) శ్రీ దీర కృష్ణ (సహ-రుణగ్రహీత సం.1), శ్రీమతి మల్లుగ శ్రీ కాన్య (సహ-రుణగ్రహీత సం.2), శ్రీ దీర శ్రీమ (సహ-రుణగ్రహీత సం.3) & శ్రీ దీర కుమార్ (సహ-రుణగ్రహీత సం.4) HCFWARSEC00001032326	(27/07/2026) 06-07-2026 తేదీ నాటికి రూ.9,73,522/-	సబ్ రిజిస్ట్రార్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ సర్వంపేట్ రెవిన్యూ, సర్వంపేట్ మున్సిపాలిటీ లిమిట్స్ పరిధిలో MGT ప్లింత్ ఏరియా 256 చ.అడుగులు మరియు 156.50 చగజాలు లేదా 130.85 చ.మీటర్ల ఖాళీ స్థలంతో తూర్పున ఒక గది, టిన్ రూఫ్ ఇల్లు మొత్తం విస్తీర్ణం 313 చగజాలు, జిల్లా పరిషత్ వరంగల్, మండల పరిషత్ సర్వంపేట్, సర్వంపేట్ రెవిన్యూ గ్రామం వద్దగల వార్డు నం.18, సర్వంపేట్ మున్సిపల్ ఇంటి నం. 18-213/3/సి కలిగిన ప్రస్తుత ఇల్లు మరియు ఖాళీ స్థలం **సరిహద్దులు:** ఉత్తరం: మున్సిపాలిటీ రోడ్డు, దక్షిణం: కాలే కొమరయ్య ఖాళీ ఇల్లు మరియు ఖాళీ స్థలం, తూర్పు: పార్ల ఎల్లయ్య ఇల్లు మరియు ఖాళీ స్థలం, పడమర: వీర కుమార్ ఉప్పుడ్డి గోడ్	14-11-2026
6 విశ్వక్ సాయి కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ (రుణగ్రహీత), వేముల లక్ష్మి (సహ-రుణగ్రహీత సం.1) & వేముల కుమార్ బి. (సహ-రుణగ్రహీత సం.2) UGKAMM50000011598 & UGKAMS50000043472	(27/07/2026) 06-07-2026 తేదీ నాటికి రూ.21,14,903/-	జి.పి. శివాయపల్లి H/o. పొందార్తి, ఎంపీ రాజంపేట్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, దోమకొండ, జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ లిమిట్స్ పరిధిలో కామారెడ్డి జిల్లా, రాజంపేట్ మండలం శివాయపల్లి H/o. పొందార్తి గ్రామం వద్దగల హైవే ప్రధారం ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు 37'6' అడుగులు, తూర్పు నుండి పడమర దిశ్రేకం వైపు 37'6' అడుగులు, దక్షిణం వైపు 37'4' అడుగులు, మొత్తం 1400 చ.అడుగులు+ 155.55 చగజాల ఫ్లాట్ విస్తీర్ణం ఖాళీ స్థలం జి.పి.ఇంటి నం. 1-116/1 మరియు **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జీపి స్థలం, తూర్పు: రోడ్డు, పడమర: కృష్ణవేణి ఖాళీ స్థలం.	14-11-2026
7 రాజయ్య షీప్ ఫారం (రుణగ్రహీత) పోగుల దయ్యాలయ్య (సహ-రుణగ్రహీత సం.1)& పోగుల లలిత (సహ-రుణగ్రహీత సం.2) HCFWARSEC00001820235	(27/07/2026) 06-07-2026 తేదీ నాటికి రూ.5,40,733/-	వార్డు నం.7, మహేశ్వరం, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ సర్వంపేట్ అధికార పరిధిలో సర్వంపేట్, రిజిస్ట్రేషన్ జిల్లా పరంగల్ పరిధిలో వరంగల్ జిల్లా, సర్వంపేట్ మండలం, మహేశ్వరం గ్రామం వద్దగల 600 చగజాలు లేదా 505.8 చ.మీటర్ల విస్తీర్ణంతో ఇంటి నం. 2-167 కలిగిన ప్రస్తుత ఇల్లు **సరిహద్దులు:** ఉత్తరం: బొల్లబోయిన శ్రీనివాస్ ఇల్లు, దక్షిణం: బొల్ల బలయ్య ఇల్లు, తూర్పు: జి.పి.రోడ్డు, పడమర: బొల్ల రవి ఇల్లు.	14-11-2026

తేదీ: 18-11-2026, ప్రదేశం: తెలంగాణ | సం/- అధీకృత అధికారి, ప్రూడెంట్ ARC లిమిటెడ్

కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా

- ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందికి
- అధికారులకు సీఎం ఆదేశాలు
- 19న సిద్దిపేట సభలో బీమా దరఖాస్తుల ప్రారంభం
- ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా!



హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అందాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ నెల 19న సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకం అమలు కావాలని, దానికి తగ్గట్టు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బీమా పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా అందనుంది. ఈ బీమా వల్ల ఉపాధి హామీ కూలీలతోపాటు లక్షలాది మంది పేదలు లబ్ధి పొందుతారని సీఎం తెలిపారు. ఇప్పటికే అమలవుతున్న వివిధ రకాల బీమా పథకాల్లో జీవిత బీమా కింద రూ. రెండు లక్షలు, ప్రమాద బీమా కింద రూ. పది లక్షల వరకు అందిస్తున్నట్లు ఆయనకు అధికారులు వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి, వారికి లభిస్తున్న ప్రమాద బీమాను యథాతథంగా అందేలా చూడాలని సీఎం అన్నారు. కొన్ని శాఖల్లో ప్రస్తుతం ఉన్న రెండు లక్షల రూపాయల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బీమా భద్రత అందుకుంటున్న వారిలో ఏ ఒక్కరినీ కూడా తప్పించడానికి వీల్లేదని సీఎం తేల్చిచెప్పారు.

అర్హులైన మహిళలందరికీ చీరలు

సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆయన ఆదేశించారు. చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలన్నారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ చీరల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. బీమా దరఖాస్తులను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. సమీక్ష సమావేశంలో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీఎంవో కార్యదర్శి మానిక్ రాజ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

22న హైదరాబాద్‌కు కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్ సందీప్

- పీఏసీ, పీసీసీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరు

హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల కొత్త ఇన్‌చార్జ్ బీఎం సంతోష్ ఈ నెల 22న రాష్ట్రానికి రానున్నారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా కొనసాగిన మీనాక్షినటరాజన్ స్థానంలో కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బీఎం సందీప్‌ను నాలుగు రోజుల క్రితమే పార్టీ అధిష్ఠానం తెలంగాణకు ఇన్‌చార్జ్‌గా నియమించిన విషయం తెలిసిందే. 22న ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశానికి హాజరుకున్నారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ సందీప్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు సభ్యులు హాజరుకానున్నారు. పార్టీ, ప్రభుత్వానికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల పంపకంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతానికి తీసుకునే అంశాలతోపాటు ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. మరుసటి రోజు కూడా బీఎం సందీప్ హైదరాబాద్‌లో అందుబాటులో ఉండనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు, సీనియర్ నాయకులతో కొత్త ఇన్‌చార్జ్ సందీప్ భేటీ కానున్నారు.

ఎన్‌వోసీ ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

పరిహారం చెల్ల